విన్నకోట సుశీలాదేవి

# పాపం! రచయిత

ఒక అందమైన సాయంత్రం వేళ — ఆనందరావుకి ఒక కోరిక కలిగింది?

కోరిక కలగడం మానవ సహజం? ప్రతి మనిషికీ ఏదో ఒక కోరిక వుంటుంది: ఒక కోరిక తీరాక ఇంకా, ఇంకా కోరికలు పుట్టుకొస్తూనే వుంటాయి? కోరికలకు ఆది వుందేమో కానీ అంతం లేదు:

అలాగే ఆనందరావుకి హఠాత్తుగా తానొక రచయిత కావాలనే కోరిక కలిగింది:

భారతంలో కర్ణుడి చావుకు ఆరు కారణాలున్నాయంటారు? కానీ ఆనందరావుకి రచయిత కావాలనే కోరిక కలగడానికి మాత్రం ఒకే ఒక కారణం వుంది.

వారం రోజుల క్రితం.

ఉదయం ఏడుగంటల వేళ—

ఆనందరావు అప్పటికింకా నిద్ర లేవలేదు. అతని భార్య కమల సుడిగాలిలా ఆనందరావు దగ్గరికొచ్చి—

"ఏమండోయ్? ఇది విన్నారా!" అంటూ కేక పెట్టింది? ఆనందరావు బద్ధకంగా ఆవలిస్తూ—

"ఎందుకే ప్రొద్దున్నే అలా అరుస్తావ్?" అని విసుక్కున్నాడు.

కమలకి ఛర్రున కోపం వచ్చింది.

"నా మీద ఎగిరిపడడం తప్ప మీకేవన్నా చాతొస్తే కద?" అంది మండిపడుతూ.

భార్య కోపం చూసి ఆనందరావు చప్పున తగ్గిపోయాడు.

కమలకి ఇంకా కోపం తెప్పిస్తే ఈ పూట కాఫీనీళ్లు కూడా గొంతులో పడవు?

ఆనందరావు కా విషయం బాగా తెలుసు అందుకే గొంతు మార్చి "ఏమిటి కమలా? ఇంతకీ ఏం జరిగింది!" అనడిగాడు ఎంతో సౌమ్యంగా?

"ఏమిటా! ఆ పక్కింటి సుబ్బలక్ష్మి మొగుడులేడూ!"

"ఎవరూ? రామ్మూర్తా!"

"ఆ? ఆయనే? ఆయన కధకి దీపావళి కధల పోటీల్లో మొదటి బహుమతి వచ్చిందిట? సుబ్బలక్ష్మి ఎంత గొప్పగా చెప్పిందనుకున్నారూ? హు? మీరూ వున్నారూ? ఎందుకూ!" విరసనగా పెదవి విరిచింది?

ఆనందరావు మనస్సు బాధగా మూలిగింది? "అబ్బ? కమలా? పొద్దున్నే ఇటువంటి దుర్వార్తలందిస్తా వెందుకు!" అన్నాడు మెల్లగా?

"మీ లాటి చేతకానివాళ్ళకు అన్నీ దుర్వార్తలే? మీ గురించి గొప్పగా చెప్పుకునేందుకు ఒక్క లక్షణం కూడా మీలో లేదు కదా?" నిరాశగా అంది.

"పొద్దున్నే ఈ దాడేమిటో!" అనుకుంటూ లేచి బాత్‌రూమ్ కి దూరాడు ఆనందరావు?

ఆ రోజల్లా కమల ధుమధుమలాడుతూనే వుంది? "పోనీ ఎలాగోలా ఒక్క కధ రాసి కమల ముచ్చట తీరిస్తే?" అన్పించింది క్షణం సేపు.

కానీ వెంటనే " ఆ? అదంతా ఒక పెద్ద తలనొప్పి వ్యవహారం? దానికీ, మనకీ కుదరదు?" అనుకుని వూరుకున్నాడు?

ఆ తర్వాత రెండ్రోజులకు—

కొలీగ్ సత్యం. ఆనందరావు దగ్గరికొచ్చి "ప్రఖ్యాత రచయిత శ్రీనివాసరావుకి సన్మానం? మా సమితి ఏర్పాటు చేస్తోంది? మీరు తప్పక రావాలి గురూగారూ?" అని చెప్పాడు?

సత్యం మరీమరీ చెప్పాడని ఆ సాయంత్రం మీటింగుకు వెళ్లాడు ఆనందరావు?

తీరా చూస్తే ఆ శ్రీనివాసరావు మరెవరో కాదు. ఆనందరావుతో కలిసి చిన్నప్పుడు చదువుకున్న వాడే?

'ఆ రోజుల్లో ఈ శ్రీనివాసరావుని తిట్టని మేష్టరు లేడు? అతడికెప్పుడూ తెలుగులో పదిమార్కుల కంటే ఎక్కువ రాలేదు? అసలు తెలుగులో ఎన్ని అక్షరాలు వున్నాయో కూడా అతడికి తెలీదు? అటువంటి శ్రీనివాసరావు ఈ రోజు రచయిత? అతడికి సన్మానం? తెలుగు సాహిత్యం ఎంత దౌర్భాగ్యస్థితిలో వుంది?" అనుకుని విచారించాడు ఆనందరావు?

"తను తెలుగులో ఎప్పుడూ ఫస్టే? తనెందుకు కధలు రాయకూడదూ?" అనే ఆవేశం కూడా కలిగిందా క్షణంలో?

కానీ వెంటనే — "మనకెందుకు లే ఈ గొడవ? వాడు తనకి పోటీ వచ్చానని ఏడుస్తాడు" అనుకుని ఎంతో వుదార హృదయంతో ఆ ఆలోచన నుండి విరమించు కున్నాడు ఆనందరావు.

అయితే—ఆ మర్నాడు జరిగిన సంఘటన మాత్రం ఆనందరావు లో చాలా మార్పు తెచ్చింది?

ఆ మర్నాడు ఆనందరావు ఆఫీసుకు రాగానే సత్యం అతని దగ్గరకు వచ్చాడు?

"గురూ? మీటింగు ఎలా జరిగింది!" అనడిగాడు?

"చాలా బాగుంది? ఆ శ్రీనివాసరావు చిన్నప్పుడు నాక్లాస్‌మేటే?" అన్నాడు ఆనందరావు?

"అలాగా? చెప్పావుకాదే? అక్కడ మీ ఇద్దరికి పరిచయం చేసేవాడినిగా? అన్నట్లు నిన్న మన ఆఫీసరు కూడా పంక్షన్‌కి వచ్చాడు చూశావా!" సత్యం అడిగాడు?

"నేను చూడలేదే? నిజంగా వచ్చాడా!" ఆశ్చర్యంగా అడిగాడు ఆనందరావు?

"ఆ? ఆయనకి రచయితలంటే చాలా ఇష్టం? ఇటువంటి ఫంక్షన్లనేమీ వదులుకోడు?"

"నిజంగానా!" ఇంకా ఆశ్చర్యం లోనుండి తేరుకోలేదు ఆనందరావు?

"అవును గురూ? ఆయన కధలంటే చెవికోసుకుంటాడు? ఆయన కొనని పత్రిక లేదు? చదవని కధ లేదు?" అన్నాడు సత్యం. ఆనందరావుకు నోట మాట రాలేదు?

ఎప్పుడూ దూర్వాసమునిలా ఎగిరెగిరిపడే ఆఫీసరుకి కధలంటే ఇష్టమా? తన క్రింది గుమస్తాలను తిట్టందే నిద్రపోని ఆఫీసరుకింత కళాత్మక హృదయం వుందా!

ఆనందరావు ఆ విషయాన్ని జీర్ణం చేసుకోలేక పోతున్నాడు?

గురూగారూ? మన ఆఫీసరుకి రచయితలంటే పిచ్చి అభిమానం? నిన్న ఎవరితోనో అంటున్నాడు "మా ఆఫీసులో ఒక్క రచయితయినా లేడని? మనలో ఎవడైనా ఒక్క కధ రాస్తే చాలు వాడిని నెత్తి మీద పెట్టుకుంటాడు! కానీ మనకెవ్వడికీ అంత అదృష్టం లేదులే?" నిరాశగా అన్నాడు సత్యం?

ఆనందరావు మౌనంగా వుండిపోయాడు.

"ఇక నాసీట్లోకి పోతా గురూ? మళ్లీ మన దూర్వాసుడు చూస్తే వూరుకోడు?" అంటూ సత్యం వెళ్లిపోయాడు?

సత్యం వెళ్లింది కూడా గమనించలేనంత తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయాడు ఆనందరావు?

ఆ సాయంత్రమే ఆనందరావుకి ఒక చిత్రమైన కోరిక కలిగింది? తను అర్జంటుగా ఒక రచయిత అయిపోయి — ఆఫీసరుగారి అభిమానాన్ని సంపాదించాలి?"

* * *

మర్నాడు వుదయం ఆఫీసుకెడ్తూ కమలని పిలిచాడు? పిలిచి—

"కమలా? సాయంత్రం నేను అయిదు గంటలకల్లా ఇంటికి వచ్చేస్తాను?" అన్నాడు ఆనందరావు?

కమల తెల్లబోయి చూసింది? ఆరోజు సూర్యుడు తూర్పున అస్తమిస్తాడన్నా ఆమె కంత ఆశ్చర్యం కలగకపోను?

"ఏనిమిదయితేగానీ మీకు ఇల్లు కనబడదు కదా? ఈరోజు ఏమైందేమిటి!" అంది సాగదీస్తూ.

"సాయంత్రం త్వరగా వచ్చి కధ రాయబోతున్నాను? నీ టేబిల్ సర్ది వుంచు?" అన్నాడు.

కమల ఆ మాటల్ని నమ్మలేదు? "చాల్లెండి జోకులు? అవతల ఆఫీసుకు టైమవుతోంది మీకు? త్వరగా వెళ్లండి?" అంటూ టిఫిను బాక్సు అందించింది?

"జోక్ కాదు డియర్? నిజం? సాయంత్రం నీకే తెలుస్తుందిగా?" అంటూ ఆనందరావు సైకిలెక్కి వెళ్లిపోయాడు.

ఆ సాయంత్రం — చెప్పినట్లుగానే అయిదింటికి ఇంటికి చేరాడు ఆనందరావు?

ముందు గదిలోకి అడుగుపెట్టి "ఇది తన ఇల్లా! లేక వింత వస్తు ప్రదర్శన శాలా?" అనుకున్నాడు.

పిల్లల పుస్తకాలు — పేపర్లు — చీరలు. వంటింట్లోని గిన్నెలు ముందు గదినిండా పరచి వున్నాయి?

టేబిల్ వేపు చూసి ఖంగుతిన్నాడు? ఎవరో దాని మీద ఇంకు వలకబోసినట్లున్నారు? కాగితాలు. పెన్నులు — పెన్సిళ్ల ఆ సముద్రంలో పడవల్లా తేలుతున్నాయి?

ఆనందరావు కోపం ఆపుకోలేకపోయాడు?

"కమలా?" బిగ్గరగా అరిచాడు?

కమల ఎంతో మెల్లగా వచ్చింది?

"అదేమిటండోయ్? నిజంగా అయిదు గంటలకే వచ్చేశారే?" అంది నవ్వుతూ?

కానీ ఆనందరావు నవ్వలేదు?

"కమలా? ఏమిటిది! ఇల్లా? వల్లకాడా? నువ్వసలు గృహిణివేనా! ఇల్లు ఇలాగేనా వుంచేది? నా టేబిల్ సర్దమన్నానుగదా? ఎందుకు సర్దలేదు?" తీవ్రంగా అన్నాడు?

బాగుందండోయ్? పిల్లలున్న ఇల్లు ఇంకెలా వుంటుంది? ఇంటి పనంటే ఆఫీసులో ఫాను క్రింద కూర్చుని కాగితాల మీద బరకడం కాదు? వంట పని — ఇంటిపని రెండూ నేను చెయ్యలేను? ఒకటి మీరు చెయ్యండి? రెండోది నేను చేస్తాను? తెలిసిందా!"

తాపీగా అని లోపలకు వెళ్లిపోయింది కమల? ఆనందరావు నోరు మూసుకుని ప్యాంటు — మార్చి లుంగీకట్టి తనే ఇల్లు సర్దడం మొదలెట్టాడు? గంటయ్యాక గది ఒక కొలిక్కి వచ్చింది?

బాత్‌రూమ్‌లో కెళ్లి ముఖం కడుక్కు వచ్చి తను తెచ్చుకున్న తెల్లకాగితాలు. టేబిల్‌పైన పరిచాడు? కుర్చీలో కూర్చుని వ్రాయడానికి వుపక్రమించాడు?

కానీ మెదడంతా శూన్యమైపోయింది? వేడి వేడి కాఫీ త్రాగితేగానీ బుర్ర పనిచెయ్యదన్పించింది?

"కమలా? కాస్త కాఫీ ఇస్తావా!" భయం భయంగా అడిగాడు?

పది నిముషాల తర్వాత కమల కాఫీ కప్పుతో వచ్చింది?

ఎదురుగా టేబిల్‌పై తెల్లకాగితాలు ముందేసుకుని — చేతిలో పెన్ను పెట్టుకుని తీవ

**... తాపీగా అని లోపలికి వెళ్ళిపోయింది కమల. ఆనందరావు నోరు మూసుకుని పాంటు మార్చి లుంగీ కట్టి తనే ఇల్లు సర్దుకోవడం ప్రారంభించాడు. గంటయ్యాక గది ఒక కొలిక్కి వచ్చింది. బాత్‌రూమ్‌లోకి వెళ్ళి మొహం కడుక్కొని వచ్చి తను తెచ్చుకున్న తెల్లకాగితాలు టేబుల్‌పైన పరిచాడు.**

ంగా ఆలోచిస్తున్న భర్తని చూస్తూ చాలా ముచ్చట పడిపోయింది?

"ఈయన నిజంగానే కథ రాస్తున్నారే!" అనుకుంటూ ఆనందపడింది?

"ఏవండీ? కాఫీ ఇదుగోండీ?"

"అక్కడపెట్టి నన్ను డిస్టర్బ్ చెయ్యకుండా వెళ్లు?" అన్నాడు సీరియస్‌గా?

మరొకసారైతే ఆ నిర్లక్ష్యానికి తలవాచేలా చివాట్లు పెట్టేది? కానీ ఈ రోజు భర్త కథ వ్రాయబోతున్నాడనే ఆనందంలో ఆ విషయాన్ని పట్టించుకోలేదు?

మళ్లా ఎనిమిదింటికి భోజనానికి పిలవడానికి భర్త గదిలోకి వచ్చిన కమల ఆశ్చర్యపోయింది?

గదినిండా తెల్లకాగితాల వుండలు — కాగితం మీద ఏదో రాసేసి — మళ్లా దాన్ని కొట్టేసి — ఆ కాగితాన్ని వుండచుట్టి విసిరేస్తున్నాడు.

మళ్లా ఆలోచన — మళ్లా రాత? భర్త అవస్థకి జాలిపడింది కమల?

దగ్గరగా వెళ్లి "ఏవండీ? భోజనానికి రండి? చాలా అలిసిపోయినట్లున్నాడు?"అంటూ అతన్ని చేతిలోని పెన్ను తీసి ప్రక్కన పెట్టింది?

ఆనందరావు తన రచనా కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసి కమలవెంట లోపలకు నడిచాడు. కంచంలో రకరకాల పదార్థాలు కన్పించాయి?

"కథ రాయాలంటే ఎంతో మానసిక శ్రమ చేయాలి? బుర్ర వేడెక్కిపోతుంది? అందుకని మీరు బాగా తినాలి? తెలిసిందా?" అంటూ కొసరి కొసరి తిన్పించింది? చివరగా గ్లాసెడు పెరుగు అతని కంచంలో దిమ్మరించింది?

ఆ ప్రేమకు తబ్బిబ్బుపడ్డాడు ఆనందరావు? భోజనమయ్యాక మళ్లా కథ రాయడానికి కూర్చున్నాడు? కానీ కడుపునిండా భోజనం చెయ్యడం వలన కళ్లు మూసుకుపోసాగాయి?

ఇక ఇలా కాదనుకుని మర్నాడు ఆఫీసుకు శెలవుపెట్టి లైబ్రరీకి వెళ్లాడు?

సాయంత్రం వరకూ అక్కడున్న పాత వార, మాస పత్రికలలోని కథలన్నీ చదివి — చివరికి ఒక కథ తయారు చేశాడు? మర్నాడు వుదయం ఆ కథని కమలకు చూపాడు? ఆవిడ ఆసాంతం చదివి—

"ఒక పని చెయ్యరాదుటండీ?" అంది "దీన్ని పోష్టు చెయ్యడమా?"

"కాదు? ఈ కథని తీసుకెళ్లి పక్కింటి సుబ్బలక్ష్మి మొగుడికి చూపెట్టండి?" అంది.

ఆనందరావు అహం దెబ్బతింది?

"చస్తే వెళ్లను?" అన్నాడు? "తిరిగొస్తే ఇంకెంత అవమానం? మరేం ఫర్వాలేదు వెళ్లండి అంది కమల.

ఆనందరావు ఆలోచించాడు? ఆమె మాటలు సబబుగానే తోచాయి? ఆ సాయంత్రమే రామ్మూర్తి దగ్గరకు వెళ్లాడు?

"రండి? రండి" రామ్మూర్తి ఆహ్వానించాడు. కుర్చీ చూపి కూర్చోమన్నాడు.

ఆనందరావు కూర్చున్నాడు.

"సుబ్బులూ? ఆనందరావుగారికి కాఫీ తీసుకురా?" అని భార్యకు చెప్పాడు రామ్మూర్తి. కాస్సేపు అవీఇవీ మాట్లాడి "ఏమిటి సార్? ఏదో పనిమీద వచ్చినట్లున్నారు?" అనడిగాడు రామ్మూర్తి?

కానీ ఆనందరావు తను వచ్చిన పని చెప్పడానికి మొహమాటపడ్డాడు?

అది గమనించిన రామ్మూర్తి—

"ఫర్వాలేదు? చెప్పండి సార్? ఏదైనా డబ్బు అవసరమా?" అన్నాడు.

"అబ్బెబ్బె... కాదు?"

"మరి?"

"నేనొక కథ వ్రాశాను?"

రామ్మూర్తి ఆశ్చర్యపోతూ "నిజంగానా?" అనడిగాడు?

"అవునండీ? మీకు చూపించాలని తెచ్చాను?"

"ఏదీ!"

ఆనందరావు జేబులో నుండి కాగితాలు తీసి రామ్మూర్తి కిచ్చాడు? రామ్మూర్తి చదివాడు? చదివి—

"రావుగారూ? ఇది మీ స్వంత రచనేనా?" అనడిగాడు?

"ఎందుకలా అడుగుతున్నారు!"

"కథ చాలా బాగుంది. మంచి ప్లాటు. చక్కని శైలి. వూహించని ముగింపు అద్భుతంగా వుంది కథ?"

మనస్ఫూర్తిగా మెచ్చుకున్నాడు రామ్మూర్తి? ఆనందరావు పొంగి పోయాడు?

"అయితే నా కథ అచ్చవుతుందంటారా!" ఆనందరావు అడిగాడు.

"ఇంకెందుకండీ? అనుమానం? దీన్ని ఏ పత్రిక్కి పంపించినా కళ్లకద్దుకుని వేసుకుంటారు?"

ఆనందరావు మనస్సు గాలిలో తేలిపోసాగింది? తన కథ పడుతుంది?

తను కూడా రచయిత అయినట్లే?

ఈ కద చూసి ఆఫీసరు తనని ఆకాసానికి ఎత్తేస్తాడు? కానీ ఈ కథ తను రాసిందేనని ఆఫీసరుకి ఎలా తెలుస్తుంది? "పెద్ద సందేహం కలిగింది ఆనందరావుకి? "రావుగారూ? ఈ రోజే ఈ కథని పోష్టు చెయ్యండి'' అన్నాడు రామ్మూర్తి?

"రామ్మూర్తిగారూ? మీ చేత్తోనే దాన్ని ఏదైనా పత్రిక్కి పంపండి?"

రామ్మూర్తి నవ్వుతూ "అలాగేలెండి? అన్నట్లు మీ ప్యాస్‌పోర్టు సైజు ఫోటో కూడా ఒకటి ఇవ్వండి? కథతో పాటు పంపిస్తాను?" అన్నాడు.

ఆనందరావు హాయిగా వూపిరి పీల్చాడు?

తన సందేహం తీరిపోయింది? తనే ఈ కథా రచయిత అని. ఆ కథ చదివిన ప్రతి వాడికీ తెలుస్తుంది?

"ఫోటో ఇవ్వడానికి ఏదైనా అభ్యంతరమా? రామ్మూర్తి అడిగాడు.


"అబ్బే లేదండి? తప్పక ఇస్తాను? మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలీడం లేదండీ?"

రామ్మూర్తి నవ్వేశాడు?

"రచయితల ఆశలు, ఆరాటాలు నాకు తెలుసండీ?" అన్నాడు.

ఇక నేను వెళ్లొస్తానండీ? అంటూ ఆనందరావు లేచాడు?

* * *



మరో నెలరోజులు గడిచాయి?

ఒకరోజు సాయంత్రం రామ్మూర్తి. ఆనందరావు దగ్గరకొచ్చి — "రావుగారూ వచ్చేవారం పత్రికలో మీ కథ వస్తుందండీ?" అని చెప్పాడు.

ఆనందరావు పొందిన సంతోషం వర్ణనాతీతం?

"గురూగారూ? మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలీడం లేదండీ?'' అన్నాడు.

"ఇందులో నేను చేసిందేం లేదండీ? మీ కథ బాగుంది? అచ్చవుతోంది? మీరు కృషి చేస్తే మంచి రచయితలవుతారు?''

"థాంక్స్''

ఆ రోజు నుండీ ఆనందరావు కాళ్ల భూమి మీద నిలవడం లేదు?

తన కథ ఇంకో వారం రోజుల్లో ప్రచురింప బడుతుంది? ఆఫీసరు తప్పక చదువుతాడు? ఫోటో చూసి తనని గుర్తు పడ్తాడు? అంత గొప్పగా రాసినందుకు ఆశ్చర్యపోతూ తనని పిలిచి "మిస్టర్ ఆనందరావ్ నువ్వింతటి రచయితవని తెలీదు. నీ గొప్పతనం తెలుసుకోలేక ఇన్నాళ్ల నిన్ను చాలా ఇన్సల్ట్ చేశాను. ఐ యామ్ సారీ? నీలాటి వాడు మన ఆఫీసులో వుండటం ఆఫీసుకే ఎంతో గర్వకారణం'' అంటాడు.

ఆ తర్వాత తనకో అభినందన సభ ఏర్పాటు చేస్తాడు?

ఆ సభలో.. ఆఫీసరుగారి పొగడ్తలు మరో నెల రోజులకు తనకు ప్రమోషన్...

ఆనందరావు ఇలా వూహల్లో తేలిపోతుండగా మరో నాలుగురోజులు గడిచాయి?

ఒకరోజు వుదయాన్నే పేపరుతో పాటు వచ్చిన మేగజైన్ తిరగేస్తూ "ఏవండోయ్? ఇదుగో మీ కథ పడింది చూశారా?'' కమల చెప్పింది.

ఆనందరావు ఆత్రంగా పత్రిక తీసుకుని తన పేరు చూసుకున్నాడు.

"చదువుకుంటారా!'' అనడిగింది కమల?

'అహా? ఇప్పుడు కాదు? సాయంత్రం త్వరగా వస్తాను! అప్పుడు ప్రశాంతంగా కూర్చుని చదువుకుంటాను?'' అని ఆఫీసుకెళ్లాడు

కొలీగ్స్ ఒకొక్కరే వస్తున్నారు? రిజిష్టర్లో సంతకం పెట్టి తమ సీట్లలో కూర్చుంటున్నారు?

బహుశ వీళ్ళెవరికీ తను రచయిత అయినట్లు ఇంకా తెలీదేమో, కాస్సేపయ్యాక చెప్పి ఆశ్చర్యంలో ముంచెత్తాలి'' అనుకుంటూ టేబిల్ పై నున్న ఫైళ్లను ముందుకు లాక్కోబోయాడు ఆనందరావు?

ఇంతలో ప్యూన్ వచ్చి—

"అయ్యగారు పిలుస్తున్నారండీ?'' అని చెప్పాడు.

"రాగానే మొదలయింది?'' అనుకుంటూ లేచి ఆఫీసరు గదిలోకి వెళ్లాడు ఆనందరావు.

"మిష్టర్ ఆనందరావ్? ప్లీజ్ సిడవున్?'' అన్నాడు ఆఫీసరు:

అనుకోని మర్యాదకు తడబడిపోయాడు ఆనందరావు?

"ఫర్వాలేదు? కూర్చోండి?''

"భయపడుతూనే కూర్చున్నాడు:

"మిస్టర్ రావ్? ఈ కథ మీరు రాసిందేనా?'' అన్నాడు ఆఫీసరు పత్రికను చూపిస్తూ.

అది చూడగానే ఆనందరావుకి చెప్పరాని సంతోషం కల్గింది?

అయితే తను వ్రాసిన కథని అప్పుడే ఈయన చదివేశాడన్నమాట? తను వ్రాసిన కథ చాలా నచ్చి వుంటుంది? అందుకే తనకింత మర్యాద చేస్తున్నాడు.

అమ్మయ్య? తన కోరిక తీరింది.

ఇక తనకు ప్రమోషన్ రాక తప్పదు.

"సార్? ఆ కథ నాదేనండీ?'' గర్వంగా చెప్పాడు ఆనందరావ్.

"ఐసీ'' ఆఫీసరు పేజీలు తిప్పసాగాడు.

ఆనందరావు కుర్చీలో వెనక్కి వాలి ఠీవిగా కూర్చున్నాడు.

"చాలా కష్టపడి వ్రాసినట్లున్నారు?''

"అవున్సార్? వారం రోజులు నిద్రాహారాలు మాని వ్రాశాను,''

"అలాగా? చాలా చక్కని కథ వ్రాశారు?'' అని డ్రాయరులోంచి ఒక కవరు తీసి ఆనందరావుకి అందించాడు ఆఫీసరు.

ఆనందరావు దాని వేపు ఆశ్చర్యంగా చూశాడు? "అప్పుడే తనకి ప్రమోషన్ ఇచ్చేస్తున్నాడా!'' అనుకున్నాడు క్షణం సేపు.

"తీసి చూడండి ఆనందరావ్?'' ఆఫీసర్ కంఠం కర్కశంగా ధ్వనించింది?

ఆనందరావు కవరులోనుండి బయటపడ్డ కాగితాలను పరిశీలనగా చూసి గతుక్కుమన్నాడు?

"ఆనందరావ్? ఏమిటలా తెల్లబోయి చూస్తున్నారు!''

"సార్? ఇది... ఇది'' ఆనందరావు కుర్చీ అంచుకు జరిగిపోయాడు. మనసులో ఏదో గుబులు.

"నువ్వు రాసిందీ— ఈ కథా ఒక్కలా వున్నాయని ఆశ్చర్యపోతున్నావు కదూ?'' వికటంగా నవ్వాడు?

ఆనందరావుకి చెమటలు పట్టసాగాయి? ఏమనడానికి నోరు పెగల్లేదు?

"ఆనందరావ్? ఆ కథ వ్రాసింది ఎవరో కాదు నేనే?''

ఆనందరావు బిత్తరపోయాడు.

"నా కథ కాపీ కొట్టి పేర్లు మాత్రం మార్చావ్? అంతేనా? మిష్టర్ ఆనందరావ్? నేను ఏదైనా సహిస్తాను గానీ గ్రంథ చౌర్యాన్ని సహించను? నా దృష్టిలో అది హత్యకన్నా భయంకరమైంది? పరదారా గమనము కంటే నీచమైంది? అటువంటి వ్యక్తిని నేను ఈ జన్మలో క్షమించలేను? అతడి ముఖం చూడడమే నాకసహ్యం. నీ మీద వున్న మంచి అభిప్రాయం దీనితో తుడిచి పెట్టుకు పోయింది. ఐ హేట్ యు? మిష్టర్ రావ్? గెటవుట్ ఫ్రమ్ హియర్?''

ఆనందరావు గుండె పగిలింది.

కాళ్లూ చేతులూ — చల్లబడిపోయాయి?

తన ఆఫీసరు రచయితా? తను ఆయన కథే కాపీ కొట్టాడా? మైగాడ్? ఎంత ఘోరం జరిగిపోయింది.

ఆనందరావుకు దుఃఖం వుప్పెనలా పొంగుకు వచ్చింది? శరీరం స్పృహ తప్పుతుండగా అతి కష్టం మీద బయటికి వచ్చి తన సీటులో కూలబడిపోయాడు పాపం? రచయిత ఆనందరావు?

*



## పైకి

"డాక్టర్ గారూ! మీ క్లినిక్ మేడ పైకి మార్చాక రోగులు ఎందుకు తగ్గిపోయారో ఇపుడే నాకు అర్థమయింది'' అన్నాడు కైలాసం.

"అలాగా! ఏమిటది?'' అడిగాడు డాక్టర్.

"పైకి పోవుటకు దారి — అనే బోర్డు వల్ల'' చెప్పాడు కైలాసం.

—కె.ఆర్. శంకర్
(విశాఖపట్నం)

